W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

18-6-2025






## జిల్లా ప్రగతి కొనసాగించాలి

### ముజమ్మిల్ ఖాన్

రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి, సంక్షేమ అంశాలలో ఖమ్మం జిల్లా కొనసాగిస్తున్న విజయగాధను కొనసాగించాలని బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్రంలో నిర్వహించిన ఐఎఎస్ అధికారుల బదిలీల నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ సంచాలకులుగా బదిలీపై వెళ్తున కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని జిల్లా అధికారుల బృందం నిర్వహించారు.




## వైరా అభివృద్ధికి రూపశిల్పి
# రాందాస్ నాయక్

పదే పదే హామీలిచ్చే నాయకుల కాలంలో, ఒక్కసారి మాట ఇచ్చిన తర్వాత మడమ తిప్పని నాయకుడిగా ప్రజల గుండెల్లో చెరిగిపోని ముద్ర వేసిన ప్రజానేత వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాస్ నాయక్. రాజకీయ పదవిని ఓ తాత్కాలిక గద్దికాగానే చూడని ఆయన, అధికార పీఠాన్ని సేవా పీఠంగా మార్చిన అరుదైన ఉదాహరణగా నిలిచారు.




## ఖమ్మం మెడికల్ కళాశాలపై

# ఎన్ఎంసీ రెడ్‌సిగ్నల్?

- వైద్య విద్యకు ఉత్కంఠ.. ఎన్ఎంసీ తీర్పు కోసం ఎదురుచూపు
- అన్నీ ఉండి అనుమతి లేకుండా పోయిందా?
- విద్యార్థుల భవితవ్యంపై తులాభారంలో ఖమ్మం మెడికల్!
- బిల్డింగ్స్ ఉన్నాయి.. బెంచ్‌లు ఉన్నాయి.. ఇక అనుమతి ఎక్కడ?

ఖమ్మం నగరానికి గర్వకారణమైన ప్రభుత్వ మెడికల్ కళాశాల ఇప్పుడు సంక్షోభంలో చిక్కుకుంది! రూ.166 కోట్ల పెట్టుబడి, 30 ఎకరాల విస్తీర్ణం, విద్యార్థుల శాతం ఉత్తీర్ణత, సమర్ధవంతమైన టీచింగ్ ఫ్యాకల్టీ, ఆధునిక సదుపాయాలు అన్నీ ఉన్నా.. నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) మాత్రం అసంతృప్తిగా తల ఊపింది. రాష్ట్రంలో విశాల విస్తీర్ణంతో, అనుబంధ ప్రభుత్వాస్పత్రితో అత్యుత్తమంగా గుర్తింపు తెచ్చుకున్న ఖమ్మం మెడికల్ కాలేజీకి ఇప్పుడు మూడో ఏడాది ఎంబీబీఎస్ సీట్ల భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారింది. ఇప్పటికే రెండు బ్యాచ్‌లకు అనుమతులు పొందిన ఈ మెడికల్ సంస్థ.. ఇప్పుడు తన స్థాయిని నిలబెట్టుకోలేకపోయిందా? ఎన్ఎంసీ అసంతృప్తి వెనుక వాస్తవాలు ఏంటి? అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఈ విద్యా సదన్‌కు తాజాగా ముప్పుగా మారిన ఈ తనిఖీలు ఏ సంకేతాలు ఇస్తున్నాయి? ప్రభుత్వ రంగంలో అత్యున్నతంగా గుర్తింపు తెచ్చుకున్న ఖమ్మం మెడికల్ కళాశాల వెనకే ఉన్న ఆంతర్యాన్ని బహిర్గతం చేయాల్సిన సమయం ఇది. ఇకపోతే.. విద్యార్థుల కలలపై గుదిబండ పడే ప్రమాదముంది!

### ఎన్ఎంసీ అసంతృప్తికి అసలు కారణాలు ఏమిటి?

ప్రస్తుతం కీలకంగా మారింది... మూడవ సంవత్సరం ప్రారంభానికి అవసరమైన ఎన్ఎంసీ అనుమతుల జారీ. నేషనల్ మెడికల్ కమిషన్ బృందం ఇటీవల ఖమ్మం కాలేజీని పరిశీలించి, కొన్ని కీలక లోపాలను గుర్తిం చిందట. రాష్ట్రవ్యాప్తంగా 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై ఈ బృందం తలపెట్టిన తనిఖీల్లో ఖమ్మం కూడా నెగెటివ్ జాబితాలో ఉండడం షాకింగ్‌గా మారింది.




## చిన్న తిరుపతిని పరిశీలించిన
# టీటీడీ అధికారులు

కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంను తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఇంజనీరింగ్ అధికారులు మంగళవారం పరిశీలించారు. ఇటీవలే కూసుమంచి మండలానికి వచ్చిన రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని జీళ్ళచెరువు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి గురించి చర్చించారు.

FOLLOW: @ANNTELUGU
18-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# రైతుల అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రజా ప్రభుత్వం

**దమ్మపేట ,జూన్ 17 మహా :** వ్యవసాయ పనులు ప్రారంభం కాబడిన మొదటి రోజే ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులకు తీపి కబురు అందించిన ప్రజా ప్రభుత్వం తీరుపట్ల మండల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల హామీలో మాట ఇచ్చిన విధంగానే ప్రభుత్వం ఏర్పాటు చేయబడిన 18 నెలల కాలంలోనే రైతులకు రెండులక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని రైతులు సంబరాలు చేసుకున్నారు. అదే మాదిరిగా వ్యవసాయ చేస్తున్న ప్రతి రైతు ఖాతాలో రైతుబంధు పథకం నగదు జమ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడాన్ని రైతులు స్వాగతిస్తున్నారు. ఎకరానికి పన్నెండు వేల చొప్పున అందించే ఏకైక రైతు ప్రభుత్వం కేవలం తెలంగాణా ప్రభుత్వం ఒక్కటే నంటూ రైతు నాయకులు పల్లెల్లో సంబరాలు జరుపుతున్నారు. పార్టీలకు ,కులాలకు ,మతాలకు అతీతంగా రైతు అనే ప్రతి వారికి రైతు బంధు నగదును నేరుగా రైతుల ఖాతాల కు జమ చేయబడుతుందని రైతులు సంతోషంగా పండుగ వాతావరణం లో ఉన్నారు. వర్షాలు సమృద్ధిగా ఉండటంతో వ్యవసాయ సాగులో నిమగ్నమై న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన రైతుబంధు పథకం ఆసరాగా ఆదుకునేందుకు దోహదం చేసిందంటూ , పూర్తిగా రైతు పక్షపాతి ప్రభుత్వం అంటూ రైతులు కొనియాడుతున్నారు.



నాకు సరైన సమయంలో రైతు బంధు రావడం సంతోషంగా ఉంది. అశ్వారావుపేట నియోజకవర్గ రైతుల కష్ట ,సుఖాలు తెలిసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కు ,వ్యవసాయ మంత్రి తుమ్మల , రెవిన్యూ మంత్రి పొంగులేటి లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వానికి రైతులందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పగడాల రాంబాబు ,రైతు - దమ్మపేట



అప్పుల ఊబిలో ఈ రాష్ట్ర ఖజానాను గత పాలకులు అప్పగిస్తే ,తిరిగి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ద్వారా రైతుల కష్టాలను తీరు స్తున్నారు. ఏక కాలంలో రెండు లక్షల లోపు రుణ మాఫీ చేయడమే కాకుండా రైతన్నకు రైతుబంధు అందించడంలో సఫలీకృతుల య్యారు. ఇందుకోసం కృషి చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి ,వ్యవసాయ మంత్రి తుమ్మల , రెవిన్యూ మంత్రి పొంగులేటి ,ఎమ్మెల్యే జారె లకు ధన్యవాదాలు " తెలియజేస్తున్నాను.

యరగొర్ల రాధాకృష్ణ ,రైతు -నాచారం

# ఎంపీ రఘురాం రెడ్డి ఔదార్యంతో ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు



**ఖమ్మం, మహా:** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఔదార్యం చూపి ఆటో డ్రైవర్ల కోసం ఖాకీ చొక్కాలను సిద్ధం చేయించారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో మంగళవారం పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ వివిధ అడ్డాల నుంచి తరలివచ్చిన ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా.. మద్దినేని స్వర్ణకుమారి మాట్లాడుతూ.. ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆటో డ్రైవర్లకు.. యూనిఫామ్ చొక్కాలను ఎంపీ సమకూర్చడం..ఎంతో సంతోషకరమని అన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కార్మికులందరికీ ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో..: ఐ ఎన్ టీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీహెచ్. విప్లవ్ కుమార్, కార్పొరేటర్ దొడ్డా నగేష్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు పరికిపల్లి శ్రీను, ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, సంఘం బాధ్యులు సిద్ధల నగేష్, తోట సైదులు, కే. మధు, ఏ.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం దాసు తండా గ్రామం పంచాయతీ రేగుల తండాలో యువకుడు అనుమానస్పద స్థితిలో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది తండాకు చెందిన భానోత్ లోకేష్ 22 సం"ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు వేసుకొని మృతి చెందాడు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# అంగన్వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్థాయి వసతులతో అభివృద్ధి

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 17( మహా):** భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా పాత పాల్వంచలోని మండల ప్రాథమిక పాఠశాలల లోని అంగన్వాడీ కేంద్రంలో "అమ్మ మాట – అంగన్వాడి బాట" కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని అంగన్వాడీ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి కోసం కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా తీర్చిదిద్దబడి జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ, త్రాగునీటి , మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు.పిల్లలకు అవసరమైన ఆహారం, విద్య, ఆటపాటల వాతావరణం, ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అన్నింటిని సమగ్రమైన విధంగా అందిస్తున్నారు అని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అనుభవజ్ఞులైన టీచర్లను నియమించి వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, వారు చిన్నారుల మానసిక, భౌతిక అభివృద్ధికి తగిన తరగతులు నిర్వహిస్తున్నారని వివరించారు. తల్లిదండ్రులందరు చిన్నారులను ఖరీదైన ప్రైవేటు పాఠశాలలలో చేర్పించి ఆర్థిక భారాన్ని మోసుకోవడం అవసరం లేదు అని,అంగన్వాడీ కేంద్రాల్లోనే ఆధునిక వసతులతో కూడిన విద్యాబోధన అందుబాటులో ఉంది. ముందు అంగన్వాడీలలో చేర్పించి, తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి. ఇవే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయి" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్, మహిళా శిశు, వయోవృత్తుల మరియు దివ్యంగుల శాఖ అధికారి స్వర్ణలత లేని నా, ఐసిడిఎస్ పిడి ,సిడిపిఓ సూపర్వైజర్లు,అంగన్వాడీ టీచర్లు, పిల్లల,తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# సాఫీగా జరుగుతున్న 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ



**ఖమ్మం, మహా:** జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు నెలల రేషన్ పంపిణీ ప్రక్రియ సాఫీగా జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, ఖమ్మం అర్బన్ మండలంలోని శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్ లో రేషన్ షాపులను డిప్యూటీ తహసిల్దార్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ నెలలో 3 నెలల రేషన్ ను రేషన్ కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామని, దీని కోసం మన జిల్లాకు 21 వేల 915 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం స్టాక్ వచ్చిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 4 లక్షల 15 వేల 904 రేషన్ కార్డులకు ఇప్పటి వరకు 3 లక్షల 3 వేల 596 రేషన్ కార్డులకు రేషన్ షాప్ ల నుంచి మూడు నెలల రేషన్ అందిందని అన్నారు. రేషన్ బియ్యం సరఫరా అంశంలో అప్రమత్తంగా ఉండాలని, అక్రమ బియ్యం రవాణా జరగకుండా ఉండేందుకు అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో, ఆర్డిఓ ల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని అన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్లు చేపట్టిన తనిఖీలలో భాగంగా ఖమ్మం అర్బన్, పెనుబల్లి, కల్లూరు, సత్తుపల్లి, ఏన్కూరు, తల్లాడ మండలాల్లో ఇప్పటి వరకు 5 అక్రమ బియ్యం రవాణాదారులపై 6ఏ కేసులు నమోదు చేసి 7 లక్షల 29 వేల రూపాయల విలువ గల 213 క్వింటాళ్ల సన్న బియ్యంతో పాటు 12 లక్షల 50 వేల రూపాయల విలువ గల 3 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు.

# రైతు భరోసా ఖాతాల్లో జమ

**ఖమ్మం, మహా:** రైతు భరోసా వానాకాలం 2025 లో భాగంగా రైతుల ఖాతాల్లో సోమవారం నుండి నేరుగా జమచేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమచేయనున్నట్లు వ్యవసాయ అధికారి అన్నారు. సోమవారం మొదటి రోజున 2 లక్షల 13 వేల 932 మంది రైతులకు 123 కోట్ల 38 లక్షల 40 వేల 175 రూపాయలు, రెండో రోజు మంగళవారం 3 ఎకరాల వరకు భూమి గల 46 వేల 859 మంది రైతులకు మొత్తం 70 కోట్ల 6 లక్షల 57 వేల 468 రూపాయలను, ఇప్పటివరకు 2 లక్షల 60 వేల 791 మంది రైతులకు 193 కోట్ల 44 లక్షల 97 వేల 643 రూపాయలను రైతు భరోసా వానాకాలం-2025 క్రింద రైతుల ఖాతాల్లో జమచేసినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. 5 జూన్, 2025 నాటికి పట్టాదారు పాస్ పుస్తకం పొందిన, డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) ఫెయిల్ అయిన రైతు సోదరులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి, ఖాతా నెంబర్ ను నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.

# వైరా అభివృద్ధికి రూపశిల్పి నాయక్




## ఇందిరమ్మ ఇంటి ఆశయానికి ఆశ్రయమైన నాయకుడు రాందాస్ నాయక్

**3900 ఇండ్లకు ప్రాణం పోసిన ప్రజానాయకుడు**

**ప్రజల సమస్యలే తన సమస్యలు అన్న ఎమ్మెల్యే**

**ఇంటింటా ఆశలు నింపిన రాందాస్ నాయక్ నాయకత్వం**

పదే పదే హామీలిచ్చే నాయకుల కాలంలో, ఒక్కసారి మాట ఇచ్చిన తర్వాత మడమ తిప్పని నాయకుడిగా ప్రజల గుండెల్లో చెరిగిపోని ముద్ర వేసిన ప్రజానేత వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాస్ నాయక్. రాజకీయ పదవిని ఓ తాత్కాలిక గద్దికాగానే చూడని ఆయన, అధికార పీఠాన్ని సేవా పీఠంగా మార్చిన అరుదైన ఉదాహరణగా నిలిచారు. జిల్లాలో ముగ్గురు మంత్రులతో సత్సంబంధాలు కలిగి ఉండే నాయకుడిగా ఉండటం ఒక సంగతి, కానీ వారిని ఒప్పించి తన నియోజకవర్గానికి అభివృద్ధి పనులు తేవడం ఆయనకు ఒక్కటే లక్ష్యం.

### 3900 ఇందిరమ్మ ఇళ్లకు నిధులు

ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి వైరా నియోజకవర్గాన్ని కేంద్రంగా మార్చి, ఖమ్మం జిల్లాలో అత్యధికంగా - 3900 ఇళ్లకు ప్రొసీడింగ్స్ పూర్తి చేయించి లబ్ధిదారులకు అందజేసిన ఘనత ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌దే. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా, ప్రజల ఆవేదనకు ప్రతిస్పందనగా భావించిన ఆయన, రేపల్లెవాడ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, శంకుస్థాపనకు మూడునెలల ముందే శ్రీకారం చుట్టారు.

### క్రమంగా పురోగతికి ఊతం

ఎంతటి శ్రమతోనైనా ప్రజల గుడిసెల్లో నుంచి ఇంటికెళ్లే కలను సాకారం చేయాలన్న ఉద్దేశంతో, రోజువారీ స్థాయిలో అధికారులతో సమన్వయం చేస్తూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ వేగంగా ముందుకెళ్లేలా ఆయన నేతృత్వం కీలకంగా నిలిచింది. లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా, పారదర్శకంగా చేపట్టిన ఎంపికా ప్రక్రియ పట్ల ప్రజలు భరోసాగా ఉన్నారు.

### ఆప్యాయతకు మరో పేరు నాయక్

అన్న అంటూ పలకరిస్తూ, భుజం మీద చేయి వేసి, ఆప్యాయతతో మాట్లాడే నాయకుడు రాందాస్ నాయక్. ప్రజల మనసు గెలుచుకునే విధంగా, ప్రతి సమస్యను తనదిగానే స్వీకరించి ప్రభుత్వాన్ని నిలదీసే నాయకత్వం ఆయనదే. వార్డు మెంబర్ స్థాయిలో నాయకులు అధికారం దుర్వినియోగం చేస్తున్న కాలంలో, ఎమ్మెల్యే స్థాయిలో ప్రజల హక్కులకు పోరాడే నాయకుడిగా ఆయన నిలవడం విశేషం.

### పలు గ్రామాల్లో అభివృద్ధి వాసన

వైరా నియోజకవర్గంలో గ్రామాల సమస్యలను పునఃపరిశీలించి, పునరావాసం, రహదారులు, నీటి సమస్యలు, విద్యుత్ సరఫరా, మౌలిక సదుపాయాల కల్పనకు ఆయన తీసుకున్న చర్యలు అభినందనీయమైనవి. ముఖ్యంగా, ఒంటరి మహిళలు, వికలాంగులు, గుడిసెలో నివసించే కుటుంబాలకు ప్రాధాన్యతనిస్తూ చేసిన ఎంపికలు ప్రజల మెప్పు పొందుతున్నాయి.

### ఇందిరమ్మ గృహ ప్రవేశానికి జోష్

ఇల్లు పూర్తి చేసుకునే క్రమంలో ఇప్పటికే అనేక గ్రామాల్లో గృహ ప్రవేశ వేడుకలకు ఏర్పాట్లు మొదలయ్యాయి. ఆర్థికంగా వెసులుబాటు లేని కుటుంబాలకు 'ఇందిరా కాంతి పథకం' ద్వారా లక్ష రూపాయల రుణం వచ్చేలా చర్యలు తీసుకోవడం వల్ల వాస్తవంగా వేలాది కుటుంబాలకు ఊరట లభించింది. ఇదంతా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతోనే సాధ్యమైందని లబ్ధిదారుల అభిప్రాయం.



### ప్రజల అభివృద్ధికి అంకితమైన నేత

అభివృద్ధిని ఎజెండాగా పెట్టుకుని, పార్టీకి కాకుండా ప్రజలకు సేవ చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్న రాందాస్ నాయక్, ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ప్రజా నాయకత్వానికి మారుపేరు. ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించి, అధికారాన్ని వాడుకుంటూ కాదు - బాధ్యతగా మోస్తూ పని చేయడం ఆయన ప్రత్యేకత.

### రాందాస్ నాయక్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, వైరా నియోజకవర్గంలోని ప్రజలు ఇప్పుడే ఓ అభిప్రాయాన్ని నిర్మిస్తున్నారు - ఇలాంటి ప్రజానేతకు మళ్లీ అవకాశం ఇవ్వాలి. అభివృద్ధి పనులు కొనసాగాలి. ఆయనతోనే మరో దశకు వైరా వెళ్లగలదు.

FOLLOW: @ANNTELUGU
18-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# అమ్మ మాట.. అంగన్వాడీ బాట

## హాజరైన డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రాంగోపాల్ రెడ్డి, సీడీపీవో కవిత

## 25మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన సీడబ్ల్యూఓ

**కూసుమంచి, జూన్ 17, మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని రైతు వేదికలో తిరుమలాయపాలెం ప్రాజెక్టు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కూసుమంచి మండల స్థాయిలో మంగళవారం"అమ్మ మాట – అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రాంగోపాల్ రెడ్డి, సీడీపీవో కవిత, జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య ప్రారంభించారు. అనంతరం 25మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులకు యూనిఫాంలు, పలకలు, బలపాలు అందజేశారు. చిన్నారులు అనేక రకాల వేషధారణలతో అకట్టుకున్నారు. ప్రీ స్కూల్ కార్నర్స్, ప్రీ స్కూల్ మెటీరియల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహారం, ఆటపాటలతో సరదాగా గడిపారు. డీడబ్ల్యూఓ, సీడీపీవో చిన్నారులకు అక్షింతలు వేసి, బొట్టు పెట్టి, వారికి మంచి భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం చిన్నారులకు బిర్యానితో భోజనం పెట్టారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూఓ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అంగన్ వాడీ స్కూల్స్ పిల్లల అభివృద్ధి క్షేత్రాలుగా తీర్చిదిద్దబడుతున్నాయని అన్నారు. కావునా తల్లిదండ్రులు తమ పిల్లందర్ని కూడా అంగన్ వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. పిల్లల మేధో వికాసం గురించి అంగన్ వాడీ లో కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లల్లో కలిగే అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రమాదేవి, ఉమా, పుష్పలత, అంగన్వాడీ టీచర్లు ఆదిలక్ష్మి, సరితా, ఆయాలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## కలెక్టర్‌గా ముజమ్మిల్ ఖాన్ తనదైన ప్రత్యేకతను చాటారు

**ఖమ్మం, మహా:** జిల్లా కలెక్టర్ గా సుమారు ఏడాది కాలం పాటు విధులు నిర్వర్తించిన ముజమ్మిల్ ఖాన్ పాలనలో తనదైన ప్రత్యేకతను చాటుకున్నారని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న ముజమ్మిల్ ఖాన్ ను ఖమ్మంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో దయాకర్ రెడ్డి మంగళవారం కలిసి ఆయన సేవలను కొనియాడుతూ బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... జిల్లాలో బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి బదిలీ అయ్యేంత వరకు నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.లి



## కూసుమంచిలో బీజీపీ విస్తృత ప్రచారం

**కూసుమంచి, జూన్ 17, మహా:** మారుమూల పల్లెల అభివృద్ధికి పాటుపడింది కేంద్రం ప్రభుత్వమేనని బీజేపీ ప్రోగ్రాం ఇన్చార్జి ఆకుల నాగేశ్వరరావు గౌడ్ అన్నారు. మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలో ప్రధానినరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాల సుపరిపాలన పైన పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణి చేశారు. ప్రజలను కలిసి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చే పథకాల గురించి తెలియజేశారు. విశ్వకర్మ, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల గ్యాస్, కిసాన్ సమ్మన్, గ్రామీణ సడక్ యోజన, ముద్ర లోన్, సుకన్య సమృద్ధి యోజన, ఈశ్రము కార్డు,ఉచిత రేషన్ బియ్యం, గ్రామీణ ఉపాధి, రైతు వేదికలు, జాతీయ రహదారులు, అటల్ బీమా యోజన పథకాలను ప్రజలకు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ సత్యనారాయణ యాదవ్, దాసరి దుర్గయ్య, గంజి ఉదయ్ కుమార్, రావులపెంట ఉపేందర్, నాగిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలకు మరోసారిమోసం చేయవద్దు

**కారేపల్లి, మహా :** రాష్ట్రంలో అధికారంలోకి రావటానికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసగించారని, స్థానిక ఎన్నికల కోసం మరోసారి మోసం చేయవద్దని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కారేపల్లిలో జరిగినవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలు అధికారం చేపట్టిన వంద రోజులలో అమలు చేస్తామని చెప్పి 18 నెలలు గడిచిన హామీలు అమలు చేయలేదన్నారు. రైతు రుణమాఫీ మధ్యతో నిలిపారని, రైతు భరోసా నాల్గేకరాల లోపే వేశారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎంపికలో ఇందిరమ్మ కమిటీల పెత్తనంతో అబాసుపాలవుతుందన్నారు. ఇందిరమ్మ అత్మీయ భరోసా, కళ్యాణలక్ష్మి తులం బంగారం కు అతిగతీ లేదని విమర్శించారు. స్థానిక ఎన్నికల రానున్న తరుణంలో హామీల అమలంటూ సాగదీత ధోరణి చేయవద్దన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పెండిరగ్‌లో ఉంచిన రైతు భరోసా మొత్తం ఒకేసారి విడుదల చేయాలని, రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజల్ని ఓటు అడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. ప్రజలు నమ్మేలా హామీలు వెంటనే అమలు చేసి ఓట్ల కోసం ప్రజాక్షేత్రంలోకి రావాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, కే.ఉమావతి, సోసైటీ డ్కెరక్టర్ కొత్తూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే పోలీసు వారికి సమాచారం అందించాలి

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 17 (మహా):** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఓఎస్డి నరేందర్ గారి సూచనలతో టేకులపల్లి సిఐ టి.సురేష్ ఆధ్వర్యంలో అళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగారం,పెద్ద వెంకటాపురం గుత్తి కోయ గ్రామాలలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రొగ్రామ్ ను నిర్వహించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారికి భరోసా కల్పించారు. అలాగే తెలియని వ్యక్తులు తమ తమ గ్రామాలలోకి ప్రవేశిస్తే వారికి ఆశ్రయం కల్పించొద్దని టేకులపల్లి సిఐ సురేష్ సింగారం,వెంకటాపురం గుత్తికోయ గ్రామస్తులకు తెలియజేశారు.ఇటీవల వరుస ఎదురు కాల్పులు,అరెస్టుల వలన అసాంఘీక శక్తులు తమ రక్షణ కోసం చత్తీస్గడ్ ప్రాంతానికి దగ్గరగా ఉన్న తెలంగాణలోని సరిహద్దు గ్రామాల్లోకి ప్రవేశించే అవకాశం ఉన్నందున గుర్తు తెలియని వ్యక్తులు,మావోయిస్టు సానుభూతిపరులు మీ గ్రామానికి మీ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు కనిపిస్తే స్థానిక పోలీసులకు లేదా 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని,అట్టి సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వారికి తగిన నగదు పారితోషకం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.



# రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ముదిగొండ జూన్ 17 మాహా:** రైతుల భూసమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని గిడ్డింగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. మండలపరిధిలో వెంకటాపురం గ్రామంలో మంగళవారం జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని,భూసమస్యలపై పలువురు రైతులు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి రైతులతో ఆయన మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో బాగంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని ఆయన పేర్కొన్నారు. భూభారతి చట్టం వల్ల రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం,రైతు ప్రభుత్వమని రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని రాయల తెలిపారు.రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదేనన్నారు.వానాకాలం సాగుకు రైతులకు కావలసిన ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతాంగం వినియోగించుకోవాలని రాయల నాగేశ్వరరావు కోరారు.అనంతరం రాయల భూసమస్యపై తాహశీల్దార్ కు దరఖాస్తు అందజేశారు. వెంకటాపురంలో భూసమస్యలపై 35 దరఖాస్తులు వచ్చాయని తహశీల్దార్ సునీతఎలిజిబెత్ తెలిపారు.ఈకార్యక్రమంలో ఎస్కై వహీదా, సీనియర్ అసిస్టెంట్ రవీందర్,పంచాయతీ కార్యదర్శి స్రవంతి తదితరులు పాల్గొన్నారు. ముగిసిన రెవెన్యూ సదస్సులు. మండలంలో భూభారతి చట్టంపై నిర్వహించిన రెవెన్యూ సదస్సులు మంగళవారంతో ముగిశాయని తాహశీల్దార్ కొక్కుల సునీత ఎలిజిబెత్ తెలిపారు.25 గ్రామపంచాయతీలలో 31 రెవెన్యూ గ్రామాల్లో 1476 దరఖాస్తులు వచ్చాయని,కార్యాలయం హెల్ప్ డెస్క్ లో రైతులు దరఖాస్తులు అందజేస్తున్నారని 20వ తేదీ అనంతరం మొత్తం దరఖాస్తుల వివరాలను వెల్లడిస్తామని ఆమె పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు నోట్ పుస్తకాల పంపిణి

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు నోట్ పుస్తకాల పంపిణిని మంగళవారం చేపట్టారు. మండల వనరుల కేంద్రంలో ఎంఈవో దుగ్గిరాల జయరాజు చేతుల మీదిగా పాఠశాలలకు కావల్సిన నోట్ పుస్తకాలను ఆయా పాఠశాలలో హెచ్ఎంలకు అందజేశారు. 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు జిల్లా కేంద్రం నుండి మండలానికి 4864 నోట్ పుస్తకాలు వచ్చాయని ఎంఈవో తెలిపారు. వీటిని సింగరేణి మండలం లోని 59 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు అందించటం జరిగిందన్నారు. ఎంఐఎస్ మోతిలాల్, స్ట్రాంగ్ టీచర్ ఎల్.లక్ష్మణ్, హెచ్ఎంలు, సీఆర్పీలు పాల్గొన్నారు.






# మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## యాంటీ డ్రగ్ కమిటీ సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 17 (మహా):** భద్రాద్రి కొత్తగూడెంను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపు నిచ్చారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం జిల్లా ఎస్ పి రోహిత్ రాజు తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాల న్నారు. మాదకద్రవ్యాలు వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు వినియోగిం చకుండా ఉండేలా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యాసంస్థల్లో నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాల్లో డ్రగ్స్, గంజాయి వినియోగం వల్లే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు.గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యదార్థ సంఘటన ఆధారంగా వారి భవిష్యత్తుపై ఎటువంటి ప్రభావం చూపడుతుందో వీడియోల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలు ద్వారా అలవాటు మానిపించాలన్నారు. చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదకద్రవ్యాలను అలవాటు పడిన పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్పోస్టుల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివార ణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలన్నారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించా లన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు మెడికల్ షాపుల్లో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్కు సూచిం చారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతిం టుందని, ఆలోచన విధానం, భావితరాలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## పిడి యాక్టర్ నమోదు చేస్తాం: జిల్లా ఎస్పీ రోహిత్

మాదకద్రవ్యాలు వినియోగించిన లేదా రవాణా చేసిన పీడి యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం ఇప్పటివరకు 3,500 కేజీల గంజాయిని సీజ్ చేసినట్టు ఆయన తెలిపారు. జిల్లాకు ఒరిస్సా నుండి వయా సీలేరు ద్వారా అటవీ ప్రాంతం నుండి గంజాయి రవాణా నియంత్రించేందుకు భద్రాచలం చెక్ పోస్ట్ ద్వారా 24 గంటల పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి గంజాయి రవాణా ను అడ్డుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మాదకద్రవ్యాలు గుర్తించేందుకు రెండు నాక్కోటిక్ డాగ్ లను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. దానికి గాను రాష్ట్రస్థాయిలో అవార్డు కూడా అందుకున్నామన్నారు. ఆధ్యాత్మిక సాంకేతిక పరిజ్ఞానం మరియు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి జిల్లాలో మాదకద్రవ్యాల రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నట్లు ఎస్పీ వివరించారు. మాదకద్రవ్య ల వినియోగం పట్ల విద్యార్థులకు మరియు యువకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వాటి వినియోగం వల్ల పడే శిక్షల గురించి తెలపాలని అధికారులకు సూచించారు. పాఠశాల లో పాక్సో చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగాన్ని అడ్డుకునేందుకు డ్రగ్ టెస్టింగ్ కిట్లను కూడా అందుబాటులోకి తేనున్నట్లు ఆయన తెలిపారు. భద్రాచలంలో డి ఎడిక్షన్ సెంటర్ ను కూడా అందుబాటులో తీసుకువచ్చినట్లు ఎస్పీ తెలిపారు.

# కేంద్రపథకాల నమోదుకు అక్రమ వసూళ్లు

## ఉచితంగా నమోదు చేయాలని ఆదేశించిన పి.వో రాహుల్



**దమ్మపేట ,జూన్ 17 మహా :** కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రభుత్వ పథకాలు ఆదివాసి గిరిజనులు సద్వినియోగం చేసుకునేందుకు అవసరమైన నమోదు కార్యక్రమంలో అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న విషయాన్ని నేరుగా ఆదివాసి గిరిజన నాయకుడు కారం శ్రీరాములు మంగళవారం ఐటిడిఏ పివో దృష్టికి తీసుకు వెళ్ళారు. మండలంలోని జగ్గారం పంచాయతీ లో ఏర్పాటు చేసిన శ్యాచ్యురేషన్ శిభిరంలో ఒక్కొక్క వినియోగదారు వద్ద నుండి కంప్యూటర్ ఆన్లైన్ చేసేందుకు 45రూపాయల చొప్పున ఆదివాసీలనుండి వసూళ్లు చేస్తున్న విషయంపై ఆదివాసి లు మండిపడ్డారు. నేరుగా ఐటిడిఏ పివో తో ఫోన్ ద్వారా మాట్లాడటంతో ఉచితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఆదివాసి గిరిజనులు కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన " ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ శ్యాచ్యురేషన్ " పథకానికి గిరిజన పంచాయతీ లలో క్యాంపుల ను నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపులు ఈ నెల 16 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు నిర్వహించనున్నారు. వీటిలో అర్హులైన గిరిజనులకు ఆధార్ ,కుల ధృవీకరణ , ఓటర్ గుర్తింపు ,రేషన్ కార్డులు ,కిసాన్ క్రెడిట్ కార్డులు ,కిసాన్ సమ్మాన్ నిధి యోజన ,ఆయుష్మాన్ భారత్ ,ఆర్ ఓ యఫ్ ఆర్ పట్టాలు ,జన్ ధన్ , యన్ ఆర్ ఇజియస్ ,తదితర కార్డుల ను ఈ శిభిరాల ద్వారా అందజేయాల్సి ఉంది. ఈ కార్డులు లేని వారి నుండి ధరఖాస్తులను స్వీకరించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి తద్వారా మంజూరు చేయించాల్సిన ప్రాధాన్యత ఉంది. ఈ పథకాలను గిరిజన గ్రామాలు ,లంబాడ తండాలలో అవగాహన కల్పించడానికి సంబందిత మండల అభివృద్ధి అధికారి పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు , యంపిడివో లు క్యాంపులు నిర్వహించాలని ఐటిడిఏ పివో ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అంతేకాకుండా వారి వారి భాషల్లో పోస్టర్లను ముద్రించి ప్రచారం చేశారు. ఐటిడిఏ పరిదిలో ఉన్న 19 మండలాల్లో ఈ తరహా శిభిరాల ను నిర్వహించేందుకు పివో ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. దమ్మపేట మండలంలో దాదాపుగా 20 పంచాయతీ లలో ఈ గ్రామ సభలను నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదల చేసినట్లు యంపిడివో రవీంద్ర రెడ్డి తెలిపారు. నమోదు విషయంలో వసూళ్లు చేస్తున్న ట్లు తన దృష్టికి రాలేదని ,వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం తెలంగాణ రాష్ట్రం లోని రైతులకు వానాకాలం పంట పెట్టుబడి సాయంకింద రైతు భరోసా పథకం ద్వారా పూర్తి స్థాయిలో సాగు చేసేటటువంటి ప్రతీ ఎకరాకు ఆరు వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసి రైతన్న లకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతున్నలు, పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ మాట్లాడుతూ వానకాలం పంట పెట్టుబడి సాయం కింద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాగు చేసేటటువంటి ప్రతి ఒక్క ఎకరాకు రైతు భరోసా అందించి రైతన్నలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తునరాని, రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నపటికీ ప్రభుత్వం పథకాలను అమలు చేయటంలో వెనకడుగు వేయకుండా ప్రజా పరిపాలన అందిస్తుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కార్యకర్తలు కృషి చేయాలనీ నాయకులు ప్రజల మద్యల్లో ఉండి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా పని చేయాలనీ వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, పోశాలు, రెడ్యానాయక్, బండ్ల రజినీ, సరోజిని, సరిత, రజియా, భద్రు, లక్కినేని శ్యామ్,శంకర్,మధు రెడ్డి,వీరభద్రం,సర్దార్,చందర్ సింగ్,శివ, బొడ్డు అశోక్,రాసమళ్ళ నర్సయ్య, అఫ్రోజ్, నవీన్,బన్సీ లాల్, కోటి,చెన్నయ్య, పూన్య నాయక్,ఊకె నరేందర్,ఊకె రామకృష్ణ, సత్యం, విజయ్,సంజయ్,బానోత్ రవి,ఈశ్వర్,ఇస్లావత్ గణేష్, నగేష్,ధర్మయ్య గౌడ్, బానోత్ శంకర్,హనుమంతు, గోవర్దన్, జింకల,రాజు,వెంకటి,శివాజీ,శేఖర్, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్ర్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, జూన్ 17 మహా:** అంగన్వాడీ కేంద్రాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తిరుమలాయపాలెం ఐసీడీఎస్ ఏసీడీపీవో జె.రత్నకుమారి సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం, నాచేపల్లి అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు...ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల బలోపేతం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం ను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మికుమారి, టీచర్స్ కల్పన, విజయలక్ష్మి, ఉమారాణి, నాగమణి, కళావతి, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. నాచేపల్లి జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ పి.నాగమణి, టీచర్స్ గోవర్ధనమ్మ, –నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాలతో శరవేగంగా 'విద్యుత్ పనులు



**నేలకొండపల్లి, జూన్ 17 మహా:** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో విద్యుత్ సమస్యలు యుద్ధప్రాతిపధికన పరిష్కరించారు. ఇటీవల మండలం లోని మంగాపురంతండా గ్రామానికి వచ్చిన మంత్రి శ్రీనివాసరెడ్డి కి స్థానికులు విద్యుత్ సమస్యలను వివరించారు. స్పందించిన మంత్రి వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం విద్యుత్ శాఖ అధికారులు గ్రామంలో విద్యుత్ పనులు ప్రారంభించారు. కిందకు వేలాడుతున్న 38 తీగలను పైకి గుంజటం, పక్కకు ఒరిగిన స్థంభాలను సరి చేయటం, కొత్తగా స్థంభాలకు వైర్ ను లాగటం లాంటి తదితర పనులను శర వేగంగా చేపట్టారు. ఈ సందర్భంగా చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ – రాధాకృష్ణమూర్తి మాట్లాడారు... తమ సమస్యల ను మంత్రి దృష్టికి . తీసుకెళ్లగా స్పందించిన శ్రీనివాసరెడ్డి వెంటనే పనులు చేయించినందుకు రుణపడి ఉంటామని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ సీత్యా, సోసైటీ డైరెక్టర్ కోటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ ధర్మా, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, విద్యుత్ అధికారి నాగేశ్వరరావు భూక్య సాయి, తదితరులు పాల్గొన్నారు.

## నాగ సీతారాములుకు యాదవసంఘం సత్కారం



**దమ్మపేట ,జూన్ 17 మహా:** తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ గా నియామకం కాబడిన నాగ సీతారాములను మండల యాదవ సంఘం నాయకులు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ మేరకు సుజాతనగర్ లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ,పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదవ సంఘం మండల నాయకులు జోనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో బిసి వర్గానికి పెద్దపీఠ వేస్తూ గుర్తింపు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సేవాకార్యక్రమాలు చేసి అంచెలంచెలుగా ఎదిగిన నాగ సీతారాములు ను ప్రత్యేకంగా అభినందించారు. కష్టపడిన వారికి తగిన గుర్తింపు రావాలంటే కాంగ్రెస్ పార్టీలో మాత్రమే సాధ్యమని నిరూపించారని తెలిపారు. మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి పలువురి ప్రశంసలు పొందాలని సీతారాములును అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మరిబోయిన హరిబాబు యాదవ్ ,జొనెబోయిన శ్రీనివాస యాదవ్ , యర్రగొర్ల రాధయ్య యాదవ్, నూనె శ్రీనివాస్ యాదవ్ , చక్రాల మల్లేశ్వరరావు యాదవ్ , పాకనాటి శ్రీనివాస్ యాదవ్ , గోతం సత్యనారాయణ యాదవ్ , గోళ్ళ భవాని కృష్ణ యాదవ్ ,ముల్లపూడి వెంకటేశ్వర రావు యాదవ్ , ఎర్రగొర్ల రాంబాబు యాదవ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నాగ సీతారాములు మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ నాయకులకు ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. "ఎవరికైనా ఎప్పుడైనా ఏ సహాయం అవసరమైనా నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ,సమాజానికి సేవ చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాని అన్నారు.

# ఖమ్మం మెడికల్ కళాశాలపై ఎన్ఎంసీ రెడ్‌సిగ్నల్?

## వైద్య విద్యకు ఉత్కంఠ.. ఎన్ఎంసీ తీర్పు కోసం ఎదురుచూపు

- అన్నీ ఉండి అనుమతి లేకుండా పోయిందా?
- విద్యార్థుల భవితవ్యంపై తులాభారంలో ఖమ్మం మెడికల్!
- బిల్డింగ్స్ ఉన్నాయి.. బెంచ్‌లు ఉన్నాయి.. ఇక అనుమతి ఎక్కడ?




**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరానికి గర్వకారణమైన ప్రభుత్వ మెడికల్ కళాశాల ఇప్పుడు సంక్షోభంలో చిక్కుకుంది! రూ.166 కోట్ల పెట్టుబడి, 30 ఎకరాల విస్తీర్ణం, విద్యార్థుల శాతం ఉత్తీర్ణత, సమర్థవంతమైన టీచింగ్ ఫ్యాకల్టీ, ఆధునిక సదుపాయాలు అన్నీ ఉన్నా.. నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) మాత్రం అసంతృప్తిగా తల ఊపింది. రాష్ట్రంలో విశాల విస్తీర్ణంతో, అనుబంధ ప్రభుత్వాస్పత్రితో అత్యుత్తమంగా గుర్తింపు తెచ్చుకున్న ఖమ్మం మెడికల్ కాలేజీకి ఇప్పుడు మూడో ఏడాది ఎంబీబీఎస్ సీట్ల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే రెండు బ్యాచ్‌లకు అనుమతులు పొందిన ఈ మెడికల్ సంస్థ.. ఇప్పుడు తన స్థాయిని నిలబెట్టుకోలేకపోయిందా? ఎన్ఎంసీ అసంతృప్తి వెనుక వాస్తవాలు ఏంటి? అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఈ విద్యా సదన్‌కు తాజాగా ముప్పుగా మారిన ఈ తనిఖీలు ఏ సంకేతాలు ఇస్తున్నాయి? ప్రభుత్వ రంగంలో అత్యున్నతంగా గుర్తింపు తెచ్చుకున్న ఖమ్మం మెడికల్ కళాశాల వెనకే ఉన్న ఆంతర్యాన్ని బహిర్గతం చేయాల్సిన సమయం ఇది. ఇకపోతే.. విద్యార్థుల కలలపై గుదిబండ పడే ప్రమాదముంది! ఖమ్మంలో ప్రభుత్వ వైద్య విద్యకు నాంది పలికిన మెడికల్ కళాశాలం ఇప్పుడు అనుమతుల ముళ్లబాటలో నడుస్తోంది. రాష్ట్రంలోని అత్యుత్తమ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఒకటిగా పేరొందిన ఖమ్మం మెడికల్ కాలేజీపై నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) బృందం తీర్లైన అసంతృప్తి వ్యక్తం చేయడం సంచలనంగా మారింది. దాదాపు 200 మంది విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న ఈ విద్యాసంస్థకి మూడవ సంవత్సరం తరగతుల అనుమతి లభించాలంటే, ఎన్ఎంసీ మళ్లీ తనిఖీలు చేసి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సిందే. లేదంటేం విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం కావడం ఖాయం!

### వైభవంగా ప్రారంభం ఇప్పుడు అనుమతుల కోసం ఉక్కిరిబిక్కిరి!

2022 మార్చిలో ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల స్థాపన జరగగా, ఇందుకోసం ప్రభుత్వం రూ.166 కోట్లు వెచ్చించి, పట్టణ నడిబొడ్డున 30 ఎకరాల విలువైన భూమిని కేటాయించింది. పాత కలెక్టరేట్, ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణ, ఆర్‌అండ్‌బీ కార్యాలయం భూములు కలిపి విద్యా సంస్థ నిర్మాణానికి సమకూర్చారు. మొదట రూ.8.05 కోట్లు మంజూరు చేసి ఆధునికీకరణ చేపట్టి, తక్కువ సమయంలోనే కళాశాలను ప్రారంభించగలిగారు. పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలతో పాటు 100 ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి ఎన్ఎంసీ నుంచి అనుమతులు వచ్చాయి. 2023లో తరగతులు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు రెండేళ్లుగా విద్యార్థుల చేరిక విజయవంతంగా జరుగుతూ వస్తోంది.

### ఎన్ఎంసీ అసంతృప్తికి అసలు కారణాలు ఏమిటి?

ప్రస్తుతం కీలకంగా మారింది... మూడవ సంవత్సరం ప్రారంభానికి అవసరమైన ఎన్ ఎంసీ అనుమతుల జారీ. నేషనల్ మెడికల్ కమిషన్ బృందం ఇటీవల ఖమ్మం కాలేజీని పరిశీలించి, కొన్ని కీలక లోపాలను గుర్తించిందట. రాష్ట్రవ్యాప్తంగా 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై ఈ బృందం తలపెట్టిన తనిఖీల్లో ఖమ్మం కూడా నెగెటివ్ జాబితాలో ఉండడం షాకింగ్‌గా మారింది. ఎన్ ఎంసీ తనిఖీల్లో విద్యార్థుల సంఖ్య, అధ్యాపకుల నిష్క్రమణ రేటు, బయోమెట్రిక్ హాజరు వివరాలు, చికిత్స పరికరాలు, మృతదేహాల లభ్యత వంటి అంశాలపై కచ్చితంగా ఫోకస్ చేస్తుంది. ఖమ్మం మెడికల్ కళాశాలలో ఇది వరకు 100 శాతం ఉత్తీర్ణత, పూర్తి ఫ్యాకల్టీ, బలమైన హాస్పిటల్ బ్యాకప్ ఉన్నా... ఎక్కడ లోపం జరిగిందన్నది అందరికీ ప్రశ్నగా మారింది.




### మరోసారి తనిఖీపై ఆశలు!

వైద్య విద్యార్థులకు ఇది అత్యంత సున్నితమైన, కీలకమైన అంశం. ఒకసారి అనుమతి రాకపోతే, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల ఆత్మస్థైర్యం దెబ్బతింటుంది. ముఖ్యంగా మూడవ సంవత్సరం ప్రారంభంకానిదే దేశవ్యాప్తంగా వారి చదువు ఎటు పోతుందన్న ప్రశ్న మిగులుతుంది. అయితే, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎన్ఎంసీ సూచనల మేరకు లోపాలను సరిదిద్దే పనిలో పడింది. మరోసారి తనిఖీ కోసం బృందం వచ్చే అవకాశం ఉందనీ, అప్పటిదాకా అవసరమైన అన్ని సవరణలు పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నట్టు సమాచారం. దాంతో చివరికి అనుమతులు పొందే వీలు ఉందని అధికారులు చెబుతున్నారు. విద్యార్థుల కలల్ని తాకట్టుపెట్టే ఈ విధానాల వెనుక ఏదైనా అజెండా ఉందా?లేదా నిజంగా లోపాలున్నాయా?ప్రభుత్వం సమర్థత మీద నమ్మకముందా, లేదా ఎన్ఎంసి కి కోణాలు భిన్నంగా ఉన్నాయా? ఈ ప్రశ్నలకు సమాధానం వెలువడేంతవరకూ... ఖమ్మం మెడికల్ కళాశాల విషయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ కొనసాగుతుంది.

### రాష్ట్రంలో ఖమ్మం మాత్రమే అంత స్థాయిలో ఉన్నాం ఎందుకీ నిరసనం?

**హైదరాబాద్ తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల్లో ఖమ్మం కళాశాలకే స్పెషల్ రికార్డ్ ఉంది. నడిబొడ్డున 30 ఎకరాలు, అనుబంధంగా ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి వంటి మెరుగైన వసతులు, రోజుకి 2వేల రోగులు, 500 పడకల సామర్థ్యం కలిగిన చికిత్స కేంద్రం, అధునాతన మాతాశిశు ఆరోగ్య కేంద్రం - ఇవన్నీ కలసి ఒక ప్రీమియర్ మెడికల్ కాలేజీకి కావలసిన అన్ని ప్రమాణాలు పూర్తిగా ఉన్నాయి. పైగా, విద్యార్థులు మెరిట్ ర్యాంకులో చేరుతున్నారు. పాసింగ్ శాతం దేశ స్థాయిలో మెరుగ్గా ఉంది. అయినప్పటికీ ఎన్ఎంసీ బృందం 'అసంతృప్తి'గా తల ఊపినది షాకింగ్‌గా మారింది. అధ్యాపకుల వ్యాఖ్యానాల ప్రకారం, సాంకేతికంగా చిన్నచిన్న లోపాలే ఉండొచ్చేమో కానీ... అవి కాలేజీని తిరస్కరించడానికి సరిపోవు. ఒకటంటే ఒక్క కారణం లేకుండానే శిఖర స్థాయికి ఎదిగిన కాలేజీకి ఈ నిరసన రావడం వెనుక, ఇంకేమైనా పంచాయితీ ఉందా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.**

# కూసుమంచి హైవేలో రోడ్డు ప్రమాదం



**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్ర సమీపంలోని జాతీయ రహదారి ఫ్లైఓవర్ పై మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. మోటర్ సైకిల్ ను డీసీఎం వాహనం ఢీ కొట్టింది. దీంతో మోటర్ సైకిల్ పై ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రఘునాథపాలెం మండలం, వి.వెంకటాయపాలెం గ్రామానికి చెందిన బానోతు బాలాజీ, మణిచందన్(21) తండ్రి కొడుకులు తన మోటర్ సైకిల్ పై సూర్యాపేట జిల్లా, మోతె మండలానికి వెళ్ళి తిరిగి ఇంటికి అదే మోటార్ సైకిల్ పై వస్తున్నారు. మార్గం మధ్యలో కూసుమంచి గ్రామ సమీపంలో నేషనల్ హైవే పై డీసీఎం వ్యాన్ మోటార్ సైకిల్ ను బలంగా ఢీకొట్టింది. దీంతో మణిచందన్ అక్కడిక్కడే మృతి చెందగా, తండ్రి బాలాజీ తీవ్రంగా గాయపడ్డారు. తక్షణమే స్థానికులు పోలీసులకు, హైవే పెట్రోలింగ్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో కూసుమంచి ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. హైవే పెట్రోలింగ్ అంబులెన్స్ వాహనంలో క్షతగాత్రున్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నరేంద్ర మోడీ పాలన దేశానికి సుభిక్షం





టేకులపల్లి మండలంలోని కొక్యతండా తండా గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తేజవత్ శంభూ నాయక్ ఆధ్వర్యంలో మోడి 11సంవత్సరాల పాలనలో భాగంగా వికసిత్ భారత్ అమృత కాలం, సేవ సుపరిపాలన, పేదల సంక్షేమానికి మరింతగా అభివృద్ధి ఆకాంక్షిస్తూ ప్రజా సంకల్ప సభ ఏర్పాటు చేయటం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు బై రెడ్డి ప్రభాకర్ రెడ్డి,మురళి కృష్ణ (రాష్ట్ర యువమోర్చ కార్యవర్గ సభ్యులు)హాజరయ్యారు కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు బై రెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మోడి పేదల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలను వివరించటమే కాకుండా శత్రు దేశాలతో యుద్ధ వాతావరణ సమయంలో తీసుకున్న నిర్ణయాలను,మిత్ర దేశాలతో కలిసి భారత ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న విధానాన్ని వివరించారు ప్రపంచంలోనే భారతదేశంలో పేదరికం నిర్మూలన చేసి 4వ స్థానానికి ఆర్థిక వ్యవస్థను తెచ్చారు.మోడి అంటే మన దేశానికి రక్షణ, భరోసా అని కొనిడారు.మొన్న పాకిస్తాన్ ఉగ్రవాదులు పహాల్గవ్ ప్రాంతంలో మన భారతీయ స్త్రీల భర్తలను చంపేసి మోడికి చెప్పుకోండి అని చెబితే ఆపరేషన్ సింధూర్ ద్వారా కేవలం ఇద్దరు మహిళా కమెండర్స్ సహాయంతో పాక్ లోని ఉగ్ర స్టావారాలే లక్ష్యంగా 20–25 నిముషాల మధ్యలోనే ఉగ్రమూకలను మట్టుపెట్టిన ఘనత మోడి గారికే దక్కుతుందని, పాకిస్తాన్ కే కాదు భారత్ జోలికి వస్తే ఎవరైనా మట్టిలో కలవాలసిందే అని ప్రపంచ శత్రుదేశాలను హెచ్చరించారు బి ఆర్ ఎస్ పార్టీ కి 10 ఏండ్లు అధికారం ఇస్తే కే సి అర్ నియంత పాలన వలన ఒక కుటుంబం మాత్రమే బాగుపడ్డది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే కే సి అర్ బాటలోనే రేవంత్ రెడ్డి పాలిస్తున్నారని,ఇందిరమ్మ ఇండ్లు రేవంత్ ఇచ్చేది కాదని కేంద్రం లో ఉన్న మోడి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నిధులు ఇస్తే కాంగ్రెస్ పార్టీ దాన్ని నిరుపేదలకు కేటాయించకుండా దుర్వినియోగం చేస్తుందని చెప్పారు.గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రజల కష్టాలు, ఇందిరమ్మ ఇండ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.మరి ఇప్పుడు రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించి మోడీ అభివృద్ధి బాటలో అడుగులు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ టౌన్ అధ్యక్షులు రాపాక రమేష్ ,జిల్లా కౌన్సిల్ మెంబెర్ బాలాజీ నాయక్,గ్రామం పెద్దఅజ్మీరా సూర్య నాయక్, నాయకులు మంగత్యనాయక్,సత్యం ,ప్రధాన కార్యదర్శి నాగేందర్, కార్యదర్శి లక్పతి నాయక్, నవీన్,జమాల్,బాల,రాందాస్,రాజు యువకులు,మహిళలు విజయవంతం చేశారు.



# ప్రపంచ యోగ దినోత్సవం

**టేకులపల్లి - మహా :** మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ బద్దు తండా లో సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్ విభాగం వారి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయ సిబ్బందికి యోగా ప్రాముఖ్యతపై విద్యా బోధన చేసి వారిచే యోగాసనాలు చేపించడం జరిగింది ఈ సందర్భంగా పిల్లలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయుష్ వైద్యాధికారిణి విజయ శ్రీ మాట్లాడుతూ ప్రాచీన యోగా భారతీయుల అమూల్య సంపద అని దీనిలోని విశేషమైన ఆరోగ్య రహస్యాలు తెలిసిన ప్రపంచ దేశాలన్నీ దీనిని ఆచరించి లబ్ధి పొందుతున్నాయని యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి మెదడుకు శక్తిని ఇస్తుందని జీవనక్రియలను మెరుగుపరిచి రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులను దూరం చేస్తుందని నిద్రలేమి సమస్యలను దూరం చేస్తుందని ఎముకలను దృఢంగా చేస్తుందని జీర్ణ క్రియను మెరుగుపరుస్తుందని శ్వాసక్రియను మెరుగుపరిచి శరీరమంతటికి చక్కటి ప్రాణవాయువు తో కూడిన మెరుగైన రక్త ప్రసరణకు తోడ్పడుతుందని ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉన్నవి కాబట్టి ప్రతి ఒక్కరూ భారతీయ సంప్రదాయ యోగా ని ఆచరించి దాని ఫలితాలు అనుభవించి సుఖవంతమైన ప్రశాంతమైన ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని కోరారు అనంతరం వైద్య శిబిరం నిర్వహించి ఆయుర్వేదిక్ మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిశాంత్ కృష్ణవ, వైస్ ప్రిన్సిపల్ జ్యోతి, స్టాఫ్ నర్స్ భవాని, వ్యాయామ ఉపాధ్యాయులు రమాదేవి మహేష్ ఉపాధ్యాయ సిబ్బందితో పాటు ఆయుష్ వైద్యాధికారిణి విజయ శ్రీ, యోగా శిక్షకురాలు ప్రమీల, ఫార్మసిస్ట్ రజిత ,విజయ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ధరణి, స్వప్న, ఆశా కార్యకర్తలు విజయ కవిత మంగ పాల్గొన్నారు

# రైతు భరోసా పథకం - వానాకాలం 2025-26



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 17 (మహా):** రైతు భరోసా క్రింద లబ్ది పొందిన రైతుల వివరాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.రైతు భరోసా పథకంలో భాగంగా జిల్లాలో గత యంసంగిలో వున్న పట్టాదారుల సంఖ్య - 1,78, 545. గాను ఈ వానాకాలంలు కొత్తగా ఇచ్చిన పట్టాదారుల సంఖ్య - 1023 మరియు గత సీజన్లో బ్యాంకు వివరాలు సరిగా లేని పట్టా దారుల సంఖ్య -832 మరియు 550 మంది గతంలో బ్యాంకు వివరాలు నమోదు చేయనివారు వున్నారు. వానాకాలం పంటకు సంబంధించి ఇప్పటి వరకు జిల్లాలు 1,79, 535 మంది లబ్ధిదారుల వివరాలు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా సేకరించి పోర్టల్ లో నమోదు చేయటం జరిగిందని, వీటికి సంబంధించి ఈ నెల 16 వరకు 1,48,823 మంది లబ్ధి దారులకు గాను 186,38,77,971 రూపాయలను ట్రెజరీకి పంపటం జరిగినది. సోమవారం వరకు 83,271 మంది లబ్ధిదారులకు గాను 56,69,78,012 రూపాయలు నేరుగా రైతుల ఖాతాలలో జమచేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మంగళవారం మరో 30,127 మంది లబ్ధిదారులకు గాను 45,41,05671 రూపాయలను నేరుగా రైతుల ఖాతాలో జమ చేయటం జరిగిందని తెలిపారు. మొత్తం లబ్దిదారులు - 1,13,398 లబ్ధిదారులు గాను - 102,10,83,683 జమ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నూతనంగా పట్టాలు పొందిన రైతులు తమయొక్క పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు,బ్యాంకు అకౌంట్ నకలును సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించి రైతు భరోసా పోర్టల్ నందు నమోదు చేసుకోవాల్సిందిగా రైతులను కలెక్టర్ కోరారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందుతుందని ఎటువంటి రైతులు ఆందోళనలు చెందవద్దని కలెక్టర్ తెలిపారు.

09
FOLLOW: @ANNTELUGU
18-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# చిన్న తిరుపతిని పరిశీలించిన టీటీడీ అధికారులు

**కూసుమంచి, జూన్ 17, మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంను తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఇంజనీరింగ్ అధికారులు మంగళవారం పరిశీలించారు. ఇటీవలే కూసుమంచి మండలానికి వచ్చిన రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని జీళ్ళచెరువు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి గురించి చర్చించారు. దీంతో స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి టీటీడీ పాలక అధికారులతో చర్చించినట్లు తెలుస్తోంది. దీంతో మంత్రి రిక్వెస్ట్ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం స్పందించింది. ఖమ్మం జిల్లాలో పలు దేవాలయాలను పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులకు టీటీడీ ఆదేశించింది. వారి ఆదేశాల మేరకు టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు డీఈ ఎం. నాగభూషణం ఏఈ జగన్మోహన్ రావు ఖమ్మం జిల్లాలోని కొన్ని దేవాలయాల అభివృద్ధికి పనులను గుర్తించే విషయమై మంగళవారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. అందులో భాగంగానే జీళ్ళచెరువు వెంకటేశ్వరస్వామి దేవాలయంను పరిశీలించి అభివృద్ధికి కావాల్సిన పనుల వివరాలను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. గుట్ట ప్రాంతం, దేవాలయం ప్రాంగణం, మెట్లు, ఎగువ, దిగువ ప్రాంతాలను ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. వాటికి సంబంధించిన వివరాలను









**అధికారులకు ఘనంగా స్వాగతం పలికిన అధికారులు, నాయకులు..**

దేవాలయం పరిశీలనకు తిరుపతి నుంచి వచ్చిన అధికారులను స్థానిక అధికారులు, అర్చకులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అధికారులను ఆలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి-లక్ష్మినారాయణ, కాంగ్రెస్ నాయకులు పెంద్ర అంజయ్య ఘనంగా సన్మానించారు.

అడిగి తెలుసుకున్నారు. ఆలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి- లక్ష్మినారాయణ, కాంగ్రెస్ నాయకుడు పెంద్ర అంజయ్య, అర్చకులు చిలకమర్రి స్వామినాథ్, జూనియర్ అసిస్టెంట్ మురళీ దేవాలయం విశిష్టత గురించి అధికారులకు వివరించారు.జీళ్ళచెరువు వెంకటేశ్వరస్వామి దేవాలయంను పరిశీలించిన డీఈ ఎం. నాగభూషణం మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి ఉంటుందన్నారు. దేవాలయం అభివృద్ధి కావాల్సిన పనులను గుర్తించి మాకు సమాచారం మెయిల్ ద్వారా అందించాలని కోరారు. పనుల ప్రాముఖ్యతను భట్టి టీటీడీకి ప్రతిపాదనలు చేస్తామని హామి ఇచ్చారు.

# గోదావరి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ జితేష్

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 17 (మహా):** గోదావరి వరదలు వల్ల ప్రజలకు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గోదావరి వరదలపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మరియు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రతి అధికారి వాహనంలో లైఫ్ జాకెట్లు,టార్చి లైటు, తాడు, హ్యాండ్ మైకు, అందుబాటులో ఉండాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఫ్లడ్ మేనేజ్మెంట్ ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. వరద ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముంపుకు



గురయ్యే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. వరదల నుండి ప్రజలను కాపాడేందుకు గ్రామస్థాయి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సన్నాహక సమావేశంలో దిశానిర్దేశం చేసిన అంశాల పట్ల అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను రక్షించేందుకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లు, నాటుపడవలు, బోట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రానున్న మూడు నెలల వరకు అనగా అక్టోబర్ మాసం వరకు సరిపోను అన్ని రకాల నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. వరద ముంపు చర్యలు పర్యవేక్షణకు సెక్టోరియల్, జోనల్ అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. వరద యొక్క సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నెంబర్లును అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా పంచాయతీరాజ్, విద్యుత్తు శాఖ అధికారులు ముందస్తుగానే ముంపు గ్రామాల్లో పరిశీలన చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే అవకాశాలున్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు. అత్యవసర సేవలకు హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవడానికి అనుగుణంగా హెలిప్యాడ్లు ఏర్పాటు చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులకు సూచించారు. అత్యవసర సేవలు కొరకు మొబైల్ సెట్లు వినియోగించేందుకు సెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. గోదావరికి పై నుండి వచ్చే వరద సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తుండాలని చెప్పారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు విషయంలో ప్రాధాన్యతలను తెలియచేయడంతో పాటు ఇబ్బందులు రాకుండా ముందస్తుగానే ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. కిన్నెరసాని వంటి ప్రాజెక్టులు గేట్లు ఎత్తు సమయంలో ప్రభావిత ప్రాంతాలకు ముందస్తుగా తెలియజేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.















# జిల్లా ప్రగతి కొనసాగించాలి

## ముజమ్మిల్ ఖాన్ | ప్రజల సమస్యల పరిష్కారం దిశగా పటిష్ట చర్యలు

## ప్రజలకు మన సంతోషాన్ని పంచాలి, వారిపై మన అసంతృప్తి ప్రదర్శించొద్దు

## బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహణ

**ఖమ్మం,మహా:** రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి, సంక్షేమ అంశాలలో ఖమ్మం జిల్లా కొనసాగిస్తున్న విజయగాథను కొనసాగించాలని బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్రంలో నిర్వహించిన ఐఎఎస్ అధికారుల బదిలీల నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ సంచాలకులుగా బదిలీపై వెళ్తున కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని జిల్లా అధికారుల బృందం నిర్వహించారు. కలెక్టరేట్ కు చేరుకున్న ముజమ్మిల్ ఖాన్ కు గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్.సి.సి. కెడేట్స్, ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రగతిని ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ గా ముజమ్మిల్ ఖాన్ జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నారని, స్నేహపూర్వక వాతావరణంలో అధికారులంతా మంచి బృందంగా ఏర్పడి ప్రజా సమస్యలు పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేసేలా కలెక్టర్ చర్యలు తీసుకున్నారని అధికారులు వెల్లడించారు. అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి, రెవెన్యూ డివిజన్ అధికారులు, జిల్లా అధికారులు, పలువురు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో తమకు ఉన్న అనుభవాలను తెలియజేశారు. ఈ సందర్భంగా బదిలీ పై పౌరసరఫరాల శాఖ సంచాలకులుగా వెళ్తున్న ఖమ్మం జిల్లా కలెక్టర్ గా తన ప్రస్థానాన్ని ముజమ్మిల్ ఖాన్ వివరించారు. ఖమ్మం నేల చాలా పవిత్రమైందని, ఇక్కడ పని చేయడంలో చాలా సంతృప్తి లభిస్తుందని, వరదల సమయంలో ఇక్కడి అధికారులు, సిబ్బంది అద్భుతంగా పని చేశారని అన్నారు. ప్రజలకు నేరుగా క్షేత్రస్థాయిలో ఇంటారాక్ట్ అవుతూ వారి సమస్యలు పరిష్కరించేందుకు తనకు అవకాశం లభించిన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. హుస్నాబాద్ లో సబ్ కలెక్టర్ గా మొదటిసారి విధులకు చేరిన కొత్తలో ఒక ముసలావిడ తన దగ్గర వచ్చి దరఖాస్తు ఇచ్చి సమస్య పరిష్కారం చేయాలని కోరిందని, తాను ఇటీవలే చేరానని తన పరిధిలో రాదని చెప్పినా కలెక్టర్ కాబట్టి పరిష్కరించాలని ఆ ముసలమ్మ అడిగినప్పుడు ప్రజలకు వ్యవస్థ పట్ల ఉన్న నమ్మకం మొదటిసారి గమనించానని అన్నారు.కలెక్టరేట్ వ్యవస్థ 250 సంవత్సరాల నుండి ఉందని, మనకు వ్యక్తిగతంగా ఎటువంటి గౌరవం, గుర్తింపు ఉండదని, వ్యవస్థకు ఆ గౌరవం లభిస్తుందని అన్నారు. మనం ఉన్నా లేకపోయినా వ్యవస్థ ప్రజల కోసం పని చేయాలని, వ్యక్తిగత కాంట్రిబ్యూషన్ ఒక్కటి రెండు శాతాలు మాత్రమే ఉంటాయని అన్నారు. మనం న్యాయం ప్రకారం విధులు నిర్వహిస్తే ప్రజల ముఖాలపై కనిపించే సంతోషం నుండి వచ్చే సంతృప్తి ఎక్కడా లభించిందని అన్నారు. శాంతి భద్రతలు సరిగా ఉంటేనే ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. వరదల సమయంలో కార్యాలయానికి పరిమితం కాకుండా పోలీస్ కమిషనర్ నేరుగా ప్రజలలో వెళ్లి పని చేశారని కలెక్టర్ తెలిపారు.